# శ్రీమద్భగవద్గీత : 1 5 వ అధ్యాయం

# పురుషోత్తమప్రాప్తి యోగం



: వ్యాఖ్యాత :

**"అభినవ వ్యాస", "జ్ఞానప్రపూర్ణ"**


**శ్రీ దేవిశెట్టి చలపతిరావు B.Sc[Ag]**

వ్యవస్థాపకులు

ఆధ్యాత్మిక జ్ఞాన పీఠం : చిలకలూరిపేట.

Website : WWW.SRICHALAPATHIRAO.COM

Email : care@srichalapathirao.com

Contact : +91 80085 39770 / +91 98862 65225


WWW.SRICHALAPATHIRAO.COM




Contact : (Mobile) 80085 39770 / (Land Line) 08647 254716

Email : care@srichalapathirao.com

Visit www.srichalapathirao.com to listen Pravachanas

# ఓం శ్రీ కృష్ణపరబ్రహ్మణేనమః

# శ్రీమద్భగవద్గీత

# అథ పంచదశోధ్యాయః

# పురుషోత్తమప్రాప్తి యోగః

**శ్రీ భగవానువాచ :**

శ్లో|| ఊర్ధ్వ మూల మధశ్శాఖం
అశ్వత్థం ప్రాహు రవ్యయం |
ఛందాంసి యస్యపర్ణాని
యస్తం వేదస వేదవిత్ || (1)

**తా||** భగవానుడంటున్నాడు : మొదలు పైకీ శాఖలు (కొమ్మలు) క్రిందికీ ఉన్న అశ్వత్థవృక్షాన్ని నాశనం లేనిదంటారు ప్రాజ్ఞులు. దేని ఆకులు వేదాలో అట్టి అశ్వత్థ వృక్షాన్ని ఎవడు తెలుసుకుంటాడో అతడే వేదముల సారం తెలిసినవాడు.

శ్లో|| అధశ్చోర్ధ్వం ప్రసృతాస్తస్య శాఖాః
గుణ ప్రవృద్ధా విషయ ప్రవాలాః |
అధశ్చ మూలాన్యను సంతతాని
కర్మాను బంధీని మనుష్య లోకే|| (2)

**తా||** దాని (ఆ అశ్వత్థ వృక్షం యొక్క) కొమ్మలు క్రిందికీ పైకీ విస్తరించుకొని ఉన్నాయి. గుణాలచేత వృద్ధి చెందుతాయి. విషయవస్తువులే చిగుళ్ళుగా గలవి.

దాని వ్రేళ్ళు బాగా క్రిందకు పాతుకొని ఉండి మనుష్యలోకంలో కర్మలలో బంధిస్తాయి.

**శ్లో||** నరూప మస్యేహ తథోపలభ్యతే

నాంతో నచాది ర్నచ సంప్రతిష్ఠా|

అశ్వత్థ మేనం సువిరూఢ మూలం

అసంగ శస్త్రేణ దృఢేన ఛిత్వా || (3)

**తా||** దానియొక్క (సంసారవృక్షం యొక్క) రూపం ఇక్కడ అలా కనిపించదు. దానియొక్క అంతంగాని, మొదలుగాని, స్థితిగాని ఏవీ కనిపించటం లేదు. గట్టిగా పాతుకపోయిన ఈ అశ్వత్థ వృక్షాన్ని దృఢమైన అసంగశస్త్రంతో ఛేదించాలి.

**శ్లో||** తతః పదం తత్పరి మార్గి తవ్యం

యస్మిన్ గతాన నివర్తంతి భూయః|

తమేవ చాద్యం పురుషం ప్రపద్యే

యతః ప్రవృత్తిః ప్రసృతా పురాణి|| (4)

**తా||** ఆ తరువాత ఎక్కడికి చేరి మళ్ళీ తిరిగిరారో ఆ పదాన్ని వెతకాలి. ఎవరి నుండి పురాతనమైన సంసార ప్రవృత్తి వ్యాపిస్తున్నదో ఆ ఆది పురుషుణ్ణే నేను శరణు వేడుతున్నాను.

**శ్లో||** నిర్మాన మోహా జిత సంగదోషాః

ఆధ్యాత్మ నిత్యా వినివృత్త కామాః |



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9538858115

WWW.SRICHALAPATHIRAO.COM

ద్వంద్వైర్విముక్తా స్సుఖదుఃఖ సంజ్ఞైః

గచ్ఛంత్య మూఢాః పదమవ్యయం తత్ || (5)

**తా||** అభిమానం, అవివేకం లేనివారు; ఆసక్తిని వదిలినవారు; నిత్యము ఆధ్యాత్మిక జ్ఞానంలో ఉన్నవారు; కోరికలను పూర్తిగ వదిలినవారు; సుఖదుఃఖాలనే ద్వంద్వాల నుండి విడుదల పొందినవారు, మూఢత్వంతొలగి ఆ అవ్యయమైన బ్రహ్మపదాన్ని చేరుకుంటారు.

**శ్లో||** న తద్భాస యతే సూర్యః

న శశాంకో న పావకః |

యద్గత్వా న నివర్తంతే

తద్ధామ పరమం మమ || (6)

**తా||** దానిని సూర్యుడు వెలిగించలేడు. చంద్రుడు వెలిగించలేడు. అగ్ని కూడా వెలిగించలేదు. ఎక్కడికి వెళితే తిరిగి వచ్చే పనిలేదో అదియే నా పరంధామం - పరమపదం.

**శ్లో||** మమై వాంశో జీవలోకే

జీవ భూతః సనాతనః |

మనః షష్ఠాణీంద్రియాణి

ప్రకృతిస్థాని కర్షతి || (7)

**తా||** సనాతనమైన నా అంశయే జీవలోకంలో జీవుడిగా మారి ప్రకృతి యందున్న మనస్సుతో కూడిన ఆరు ఇంద్రియాలను ఆకర్షిస్తున్నది.

శ్లో|| శరీరం యద వాప్నోతి
యచ్చా ప్యుత్క్రా మతీశ్వరః |
గృహీత్వైతాని సంయాతి
వాయుర్గంధా నివాశయాత్ || (8)

**తా||** దేహేంద్రియాలకు ప్రభువైన ఈశ్వరుడు ఎప్పుడు శరీరాన్ని పొందుతున్నాడో, ఎప్పుడు విడిచిపెడుతున్నాడో అప్పుడు వాయువు పూలలోని వాసనలను తీసుకొని పోయినట్లు ఈ ఆరు ఇంద్రియాలను గ్రహించి ప్రయాణిస్తున్నాడు.

శ్లో|| శ్రోత్రం చక్షుః స్పర్శనం చ
రసనం ఘ్రాణ మేవచ |
అధిష్ఠాయ మనశ్చాయం
విషయా నుపసేవతే || (9)

**తా||** చెవి, కన్ను, చర్మం, నాలుక, ముక్కు, మరియు మనస్సు - వీటిని అధిష్టించి ఈ జీవుడు శబ్దాది విషయాలను భోగిస్తూ ఉంటాడు.

శ్లో|| ఉత్క్రామంతం స్థితం వాపి
భుంజానం వా గుణాన్వితం |
విమూఢా నాను పశ్యంతి
పశ్యంతి జ్ఞాన చక్షుషః || (10)

**తా||** దేహం నుంచి వెళ్ళేటప్పుడు గాని, దేహంలో ఉన్నప్పుడు గాని, భోగాలనుభవించేటప్పుడు గాని, గుణాలతో కూడి ఉన్నప్పుడు గాని


Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9538858115

WWW.SRICHALAPATHIRAO.COM

విమూఢులైనవారు పరమాత్మను తెలుసుకోలేరు. జ్ఞాననేత్రం గలవారు చూడగలరు.

**శ్లో||** యతంతో యోగిన శ్చైనం
పశ్యంత్యా త్మన్యవస్థితం |
యతంతోఽప్య కృతాత్మానః
నైనం పశ్యంత్య చేతసః || **(11)**

**తా||** సాధన చేసే యోగులు తమలో ఉన్న భగవంతుని చూడగలరు. చిత్తశుద్ధి లేని అవివేకులు సాధన చేసినప్పటికీ భగవంతుని చూడలేరు.

**శ్లో||** యదాదిత్య గతం తేజః
జగద్భాసయతేఽఖిలం |
యచ్చంద్ర మసి యచ్చాగ్నౌ
తత్తేజో విద్ధి మామకం|| **(12)**

**తా||** ఈ జగత్తునంతటినీ వెలిగించే సూర్యుని తేజస్సు ఏదిగలదో, చంద్రునిలోను, అగ్నిలోను ఏ తేజస్సు గలదో ఆ తేజస్సు నాది అని తెలుసుకో.

**శ్లో||** గామా విశ్య చ భూతాని
ధారయామ్యహ మోజసా |
పుష్ణామి చౌషధీ స్సర్వాః
సోమో భూత్వా రసాత్మకః || **(13)**



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9538858115

WWW.SRICHALAPATHIRAO.COM

**తా||** భూమిలోకి ప్రవేశించి ప్రాణులందరినీ నేను నా శక్తితో భరిస్తాను. ఇంకా రసాత్మకుడైన చంద్రుణ్ణి అయి సస్యాలన్నింటిని వృద్ధి పొందిస్తుంటాను.

**శ్లో||** అహం వైశ్వానరో భూత్వా
ప్రాణినాం దేహమాశ్రితః |
ప్రాణాపాన సమాయుక్తః
పచామ్యన్నం చతుర్విధం || (14)

**తా||** నేను వైశ్వానరుణ్ణి (జఠరాగ్ని) అయి ప్రాణుల శరీరాలను ఆశ్రయించి ఉంటాను. ప్రాణ అపానాలతో కూడి నాలుగు రకాల అన్నాన్ని ఆరగిస్తాను.

**శ్లో||** సర్వస్య చాహం హృది సన్నివిష్టః
మత్తః స్మృతిర్ జ్ఞాన మపోహనంచ |
వేదైశ్చ సర్వై రహమేవ వేద్యః
వేదాంత కృద్వేద విదేవ చాహం|| (15)

**తా||** నేను అందరి హృదయాలలో ఉన్నాను. నా నుండే జ్ఞాపకం, జ్ఞానం, మరపు కలుగుతున్నాయి. అన్ని వేదాల ద్వారా తెలియబడేది నేనే. వేదాంతాన్ని చేసింది నేనే. వేదాలను తెలిసినవాణ్ణి కూడా నేనే.

**శ్లో||** ద్వావిమౌ పురుషౌ లోకే
క్షర శ్చాక్షర ఏవచ |
క్షర స్సర్వాణి భూతాని
కూటస్థోఽక్షర ఉచ్యతే || (16)



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9538858115

WWW.SRICHALAPATHIRAO.COM

**తా||** లోకంలో క్షర, అక్షర అని ఈ ఇద్దరు పురుషులున్నారు. అన్ని ప్రాణులు, ఉపాధులు క్షరమైనవి. కూటస్థుణ్ణి అక్షర పురుషుడు అంటారు.

**శ్లో||** ఉత్తమః పురుష స్త్వన్యః
పరమాత్మే త్యుదా హృతః |
యో లోకత్రయ మావిశ్య
బిభర్త్యవ్యయ ఈశ్వరః || (17)

**తా||** ఇక ఉత్తమ పురుషుడో - వేరే ఉన్నాడు. అతణ్ణి పరమాత్మ అని పిలుస్తారు. ఎవరు ముల్లోకాల్లోను ప్రవేశించి భరిస్తున్నాడో అతడు నాశనం లేనివాడు, సర్వానికి ప్రభువు.

**శ్లో||** యస్మాత్ క్షర మతీ తోఽహం
అక్షరాదపి చోత్తమః |
అతోఽస్మి లోకే వేదేచ
ప్రధితః పురుషోత్తమః || (18)

**తా||** నేను క్షరానికి అతీతుణ్ణి గనుకను, అక్షరుని కన్నా కూడా ఉత్తముడను గనుకను లోకంలోను, వేదంలోను పురుషోత్తముడనని కీర్తిని పొందాను.

**శ్లో||** యో మామేవ మసం మూఢః
జానాతి పురుషోత్తమం |
స సర్వ విద్భజతి మాం
సర్వ భావేన భారత! || (19)



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9538858115

**తా|| భారతా! ఎవరైతే నన్నే ఈ ప్రకారంగా అసం మూఢుడై పురుషోత్తముడనని తెలుసుకుంటాడో అతడు సర్వము తెలిసినవాడై అన్ని విధాలుగా నన్ను భజిస్తాడు.**

**శ్లో|| ఇతి గుహ్య తమం శాస్త్రం**
**ఇద ముక్తం మయానఘ! |**
**ఏతత్ బుద్ధ్వా బుద్ధిమాన్ స్యాత్**
**కృత కృత్యశ్చ భారత! || (20)**

**తా|| భారతా! అనఘా! ఈ ప్రకారంగా అత్యంత రహస్యమైన ఈ శాస్త్రం నా చేత చెప్పబడింది. దీనిని అర్థం చేసుకుంటే బుద్ధిమంతుడవుతాడు, కృతకృత్యుడవుతాడు.**

**గద్యం:- ఓం తత్ సత్. ఇతి శ్రీ మద్భగవద్గీతాసు, ఉపనిషత్సు, బ్రహ్మ విద్యాయాం, యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జున సంవాదే పురుషోత్తమప్రాప్తి యోగోనామ పంచదశోஉధ్యాయః**

## Audio CD, Video DVD, Book, Pen Drive, External Hard Disk రూపములలో క్రింద వివరించిన గ్రంధములు (సంపూర్ణ వ్యాఖ్య సహితంగా) మావద్ద అందుబాటులో గలవు

**I. మహాభారతం :** ఆదిపర్వం, సభాపర్వం, అరణ్యపర్వం, విరాటపర్వం, ఉద్యోగపర్వం, భీష్మపర్వం.... శాంతిపర్వం; జీవనసత్యాలు; ధర్మాధర్మ విశ్లేషణ; ద్రౌపది; కర్ణుడు; ప్రశ్నలు – సమాధానములు ; మహాభారతంలోని రామాయణం;

**II. ఆధ్యాత్మిక గ్రంధములు :** కర్మసిద్ధాంతం, జీవుల సుడిగుండాలు, ప్రశాంత జీవనానికి 18 సూత్రములు, మరణాన్ని మంగళప్రదంచేసుకో, ఆధ్యాత్మిక జీవనం, శ్రీ శంకరాద్వైత వ్యాసమాల, ప్రశ్నలు - సమాధానములు;

**III. ప్రకరణ గ్రంధములు :** తత్త్వబోధ, భజగోవిందం, శ్రీ దక్షిణామూర్తిస్తోత్రం, ఆత్మవిద్యావిలాసం, ఉపదేశసారం, ఆత్మబోధ, అద్వైతసారం, సాధనపంచకం, వివేక చూడామణి, నిర్వాణషట్కం

**IV. శ్రీమద్భగవద్గీత :** 1-18 అధ్యాయములు

**V. ఉపనిషత్తులు :-** ఈశావాస్య, కేన, కఠ, ముండక, మాండూక్య, కైవల్య, గర్భ, సూర్య, దర్శన, తారసార, మహావాక్య, పంచబ్రహ్మ, గోపాలతాపిన్య, వరాహ, శాట్యాయనీ, హయగ్రీవ, దత్తాత్రేయ, గారుడ, కలిసంతరణ, జాబాలి, సౌభాగ్యలక్ష్మి, సరస్వతీరహస్య, బహ్వృచ, ముక్తిక

**VI.భక్తి:** శ్రీమద్భాగవతం,శ్రీనారదభక్తిసూత్రములు,శ్రీకృష్ణఅష్టోత్తరశతనామావళి

**VII. బ్రహ్మసూత్రములు :** శ్రీ బాదరాయణ విరచిత బ్రహ్మసూత్రములు



Email : care@srichalapathirao.com Contact : +91 8008539770 / +91 9538858115

WWW.SRICHALAPATHIRAO.COM

**VIII. గురువు :** శ్రీ గురుగీత, గురువు యొక్క అవసరము, ఆషాఢ / గురు / వ్యాస పూర్ణిమ ప్రాధాన్యత, గురువును ఎలా గుర్తించి సేవించాలి, ఎందుకు ?, గురువు పట్ల శిష్యుని కర్తవ్యం, గురూపదేశం, గురువు యొక్క ఆవశ్యకత, గురువు యొక్క అనుగ్రహం ఎందుకు ? ఎలా పొందాలి ?, గురు పాదతీర్థం

**IX. సాధనలు :** పరమార్ధ సాధనలు, సమాధి అభ్యాసం

**X. ఇతర గ్రంధములు :** మహాత్ముల సూక్తులు, ఉత్తమ జీవనవిధానం, పరమార్ధ సాధనలు , మోక్ష సాధనా రహస్యం , ధ్యానం - ప్రయోజనములు, సోऽహం భావన ద్వారా ముక్తి

**XI. మరెన్నో ఇతర గ్రంధములు**

WWW.SRICHALAPATHIRAO.COM

**Please Contact :**

**Website : WWW.SRICHALAPATHIRAO.COM**

**Email : care@srichalapathirao.com**

**Contact : +91 80085 39770 / +91 9538858115**